క్లుప్తంగా

వర్ధన్నపేట ఎమ్మెల్యేను కలిసిన పట్వారి తులసి



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణ సామాజిక సేవకుడు తులసి పట్వారి నిజామాబాద్ మాజీ సీపీ, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ సేవలు చేసిన ఎమ్మెల్యే నాగరాజు నియోజక వర్గంలో చేసిన వివిధ సేవల ఫొటో గ్యాలరీ రూపంలో జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో పట్వారి తులసి సేవలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే పట్వారి తులసిని ఎమ్మెల్యే సన్మానించారు.

రాష్ట్ర కబడ్డీ సెలెక్షన్ కమిటీలో చోటు



గంగాధర్‌రెడ్డి

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్‌రెడ్డికి రాష్ట్ర కబడ్డీ సెలెక్షన్ కమిటీలో చోటు దక్కినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి 30 వరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న అండర్-20 ఇంటర్ డిస్ట్రిక్ కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారన్నారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీలో చోటు దక్కడంపై గంగాధర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు




రుద్రూర్: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో అవసరమని కోటగిరి ఎస్సై సందీప్ అన్నారు. కోటగిరి మండలం వల్లభపూర్‌లో గ్రామస్తులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్సై శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయిలు, ఉపాధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శులు లక్ష్మణ్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రతన్‌టాటా జయంతి



నందిపేట్: భారత పారిశ్రామిక దిగ్గజం, సమాజ సేవకుడు రతన్‌టాటా జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. రతన్‌టాటా తాను సంపాదించిన ప్రతి రూపాయిలో 64 పైసలు చారిటీల ద్వారా సేవా కార్యక్రమాలకు వెచ్చించే వారని అన్నారు. కార్యక్రమంలో రవీందర్, మల్లేశ్, పవన్, మాధవ్, నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ



పెర్కిట్: ఆర్మూర్ మండలంలోని పిప్రి కాంప్లెక్స్ పరిధిలోని మగ్గిడి ఉన్నత పాఠశాల, ఖానాపూర్ ప్రాథమిక పాఠశాల, ఖానాపూర్ ఒడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాలలను పిప్రి కాంప్లెక్స్ హెచ్ఎం విశ్వనాథ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన నాణ్యతను, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని అన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున మరింత కృషిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాధవరావు మృతికి సంతాపం

నవీపేట: ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల నేత గొర్రెపాటి మాధవరావు మృతిపై జనవికాస్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి శనివారం సంతాపం వ్యక్తం చేశారు. మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చేపట్టిన సేవలను కొనియాడారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

- 90 రోజుల ప్రణాళిక అమలు చేయాలి
- ఇంటర్ విద్య ప్రత్యేక అధికారి ఒడ్డెన్న



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న ఇంటర్ బోర్డు జిల్లా ప్రత్యేకాధికారి ఒడ్డెన్న

నిజామాబాద్‌అర్బన్/ డిచ్‌పల్లి: ఇంటర్ విద్యలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా రాష్ట్ర ఇంటర్ బోర్డు 90 రోజుల ప్రత్యేక ప్రణాళికను తీసుకొచ్చిందని ఇంటర్ బోర్డు జిల్లా ప్రత్యేకాధికారి ఒడ్డెన్న పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో పాటు డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. అనంతరం అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య పర్యవేక్షణలో ప్రత్యేకాధికారులను నియమించిందని అన్నారు. చదువులో వెనుకబడిన, కళాశాలకు రెగ్యులర్‌గా రాని విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులతో పాటు వారిని అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులుగా తయారు చేసేందుకు 90 రోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారని ఒడ్డెన్న తెలిపారు. అన్ని సబ్జెక్టుల అధ్యాపకులు తమ వ్యక్తిగత ఫలితాలను మాత్రమే ఇప్పటివరకు చూసుకుంటున్నారని, దీనివల్ల గ్రూపు ఉత్తీర్ణత శాతం, కళాశాల ఉత్తీర్ణత శాతం తగ్గుతోందని అన్నారు. ఇకముందు తమ గ్రూపులకు సంబంధించిన ఇతర సబ్జెక్టుల అధ్యాపకులతో విద్య బోధనలో సమన్వయం చేసుకుంటూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. సమావేశాల్లో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వల్లే అంబేడ్కర్‌కు అవమానం



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

పెర్కిట్: జవహర్‌లాల్ నెహ్రూ హయాం నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను అవమానాలకు గురిచేస్తూ వస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ ఆరోపించారు. పార్లమెంట్‌లో అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు అవమానపరిచే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ మామిడిపల్లిలో బీజేపీ నాయకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెస్సు అనిల్ మాట్లాడుతూ.. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో మహాత్మ గాంధీ, మోతీలాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ చిత్రపటాలను పెట్టి అంబేడ్కర్‌ను విస్మరించి అవమాన పర్చలేదా అని ప్రశ్నించారు. దివంగత ప్రధాని వాజ్‌పేయి, ఎల్‌కే అధ్వానీలు తిరిగి అంబేడ్కర్ ఫొటోను పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో తిరిగి అంబేడ్కర్ ఫొటోను ఆవిష్కరించి సముచిత గౌరవం కల్పించారన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ వాదులు, నాయకులు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతిపై మౌనం వహించి సంతాపం తెలిపారు. సమావేశంలో బీజేపీ నాయకులు పులి యుగందర్, పీర్ సింగ్, కలిగోల ప్రశాంత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల నిరసన



రుద్రూర్‌లో నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు



కోటగిరిలో..

రుద్రూర్: జీపీ వర్కర్స్ జేఏసీ పిలుపు మేరకు సమస్యల సాధనకు శనివారం రుద్రూర్ మండల సమీకృత కార్యాలయాల సముదాయం ఎదుట జీపీ కార్మికులు నిరసన తెలిపారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, మల్టీపర్పస్ కార్మికుల విధానాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకుడు నన్నెసాబ్, జీపీ కార్మికులు శంకర్, నర్సింలు, వహీద్, సాయిలు, గంగారాం, సాయవ్వ, లింగవ్వ పాల్గొన్నారు.

కోటగిరిలో..

మండల కేంద్రంలోని రెంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు తమ డిమాండ్ల సాధనకు శనివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, రావాల్సిన నాలుగు నెలల వేతనం వెంటనే ఇవ్వాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు ఆనంద్, అయూబ్, పోశెట్టి, లక్ష్మణ్, సాయవ్వ, హన్మాండ్లు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలను అరికట్టండి



ఏసీపీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆర్మూర్: ఆర్మూర్ డివిజన్ పరిధిలో గంజాయి విక్రయాలను నియంత్రించి యువత తప్పుడు మార్గంలో వెళ్లకుండా చూడాలని కోరుతూ సీపీఐ నాయకులు ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వరరెడ్డిని కోరారు. పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో శనివారం కలిసి సమస్యను వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఆర్మూర్ డివిజన్ కేంద్రంతో పాటు మండలాల్లో, పల్లెల్లో విద్యార్థులు గంజాయికి బానిసలుగా మారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సభ్యులు ఆరేపల్లి సాయిలు, నాయకులు శ్రీనివాస్, నరేశ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

మెట్టులో కబడ్డీ పోటీలు



మాక్లూర్: మండలంలోని మెట్టు గ్రామంలో క్రిస్మస్ ఫెస్టివల్ టోర్నమెంట్ శనివారం కొనసాగింది. ఉదయం నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫైనల్ పోటీలు 31న ఉంటాయని టోర్నమెంట్ నిర్వాహకుడు కె ప్రసాద్‌రాజు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ కె ఫ్లాంకిన్, రెవరెండ్ కె రూబెన్, సాలమోహన్, వీడీసీ సభ్యులు మెడిత కేశ్‌బాబు, బి అబ్రహం, రత్నయ్య, యూత్ సభ్యులు కె ప్రశాంత్, డి సునీల్, జి సుధాకర్, టి డెవిడ్‌ప్రసన్న, ఎం ప్రణయ్, ఎం భాస్కర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



గుత్పలో చెక్కులు అందజేస్తున్న రవిప్రకాశ్



వేల్పూర్‌లో..

మాక్లూర్/ వేల్పూర్: మాక్లూర్ మండలంలోని గుత్ప గ్రామంలో పలువురు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవిప్రకాశ్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గంట చిన్నయ్య, బాలయ్య, శశికుమార్, జితేందర్, రవిగౌడ్, పోశెట్టి, సంజీవ్, గంగాధర్, ప్రసాద్, సతీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలో మహేందర్‌గౌడ్, బాలకిషన్‌కు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, నాయకులు గౌరాయి నరేందర్, దామోదర్‌గౌడ్, రమణ, నాయకులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం



వేల్పూర్: మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై సంజీవ్‌ను శనివారం మండల అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు జిన్న ప్రభాకర్, పబ్బ నారాయణ, బాబూరావు, ఇస్తారి రమేశ్, సూరజ్, శివకృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



మాజీ సర్పంచ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

కమ్మర్‌పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లోని పలువురు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి శనివారం పరామర్శించారు. బషీరాబాద్ మాజీ సర్పంచ్ సక్కారం అశోక్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. చౌట్‌పల్లిలో నందు, అమీర్‌నగర్‌లో తుమ్మల రాజు, దాసరి చిన్న బాలయ్య, పెద్ద బాలయ్య, పెద్ద గంగారాం కుటుంబ సభ్యులను, కమ్మర్‌పల్లిలో సుంకరి మురళిని ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, నాయకులు పూర్ణానందం, స్వామి, సుధాకర్, పాపాయి పవన్‌కుమార్, నరేందర్, సుభాష్‌గౌడ్, లింగారెడ్డి, బైకాని మహేశ్, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో ఉచిత కంటి పరీక్షలు



రుద్రూర్‌లో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

రుద్రూర్: మండల కేంద్రంలో శనివారం లయన్స్ క్లబ్ సభ్యులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 102 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 12 మందికి ఆపరేషన్ నిమిత్తం రాకాసిపేట్ లయన్స్ కంటి ఆస్పత్రికి తరలించారు. ఉచితంగా మందులు అందజేశారు.

162 మందికి బ్యాంకు ఖాతాలు

రుద్రూర్ జీపీ వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్, బోధన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జీరో బ్యాలెన్స్ అకౌంట్ ఖాతాలను ప్రారంభించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 162 మందికి నూతన ఎస్‌బీఐ ఖాతాలు ప్రారంభించినట్లు లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్యాంసుందర్ పహడే పేర్కొన్నారు. కార్యక్రమంలో రుద్రూర్, కోటగిరి లయన్స్ క్లబ్‌ల అధ్యక్షులు కేవీ మోహన్, హన్మంత్ రావ్ పటేల్, కోశాధికారి కె.ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, లింగారాం, సుచరిత, బ్యాంకు సిబ్బంది, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

మిమిక్రీ కళాకారుడికి సన్మానం



ఆర్మూర్‌టౌన్: ప్రపంచ మిమిక్రీ దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ మిమిక్రీ కళాకారుడు ఆనంద్‌ను పట్టణంలోని సవేర గ్యాస్ ఏజెన్సీ భారత్ గ్యాస్ మేనేజర్ సుమన్, సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సవేర గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీవో

వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీవో సాయిలు శనివారం పరిశీలించారు. గ్రామంలో సర్వే చేయాల్సిన ఇళ్లు, ఇంత వరకు ఎన్ని ఇళ్ల పరిశీలన చేశారో కారోబార్ లింబాద్రిని అడిగి తెలుసుకున్నారు. సమయం తక్కువగా ఉన్నందున వేగంగా ఇళ్ల సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఈజీఎస్ ఎఫ్ఏ మరియ ఉన్నారు.

పుస్తకాల ప్రదర్శన



పుస్తకాలను విద్యార్థులకు అందిస్తున్న సభ్యులు

బోధన్‌టౌన్: వివేకానంద స్వామి, భగవాన్ రామకృష్ణ మిషన్ స్థాపించి 125 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రామకృష్ణ సేవాసమితి కోటగిరి శాఖ ఆధ్వర్యంలో ఆచన్‌పల్లిలోని ఇందూరు ఉన్నత పాఠశాలలో రామకృష్ణ మిషన్‌లోని పుస్తకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా భారత జాతికి నా హితవు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పుస్తక ప్రదర్శనను తిలకించిన విద్యార్థులు పలు పుస్తకాలను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో గోగినేని శివ శ్రీనివాస్, బర్ల రమేశ్, హన్మంత్‌రావు, కొడాలి కిశోర్‌కుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన మేళాను సద్వినియోగం చేసుకోవాలి



కమ్మర్‌పల్లి: విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించే ప్రతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై జి అనిల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీవిద్యాసాయి హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విజ్ఞాన మేళాలో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్, గణిత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి, డైరెక్టర్ ప్రమీలా, లీడ్ కో-ఆర్డినేటర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల రికవరీ



రుద్రూర్: మండల కేంద్రంలో పద్మ ధనుష్, కర్లెం చిన్న కిష్టయ్యకు చెందిన సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి శనివారం అందించినట్లు ఎస్సై సాయన్న శనివారం పేర్కొన్నారు. బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్ వివరాలతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వివరాలను పోర్టల్‌లో నమోదు చేసి రికవరీ చేసినట్లు ఎస్సై తెలిపారు.

అలరించిన ఫ్రెషర్స్ పార్టీ

నిజామాబాద్‌అర్బన్: నగరంలో నిశిత కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల చైర్మన్ నిఖిల్ వినయ్‌కుమార్, కో-ఆర్డినేటర్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	లీగల్లీ వీర్ (తెలుగు)-11.45, డ్రింకర్ సాయి(తెలుగు)-2.50, బేబీజాన్(హిందీ)-6.00, మాక్స్(తెలుగు)-9.30
స్క్రీన్-2	మాక్స్(తెలుగు)-10.40, 1.35, 7.15, శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ (తెలుగు)-4.30, 10.40
స్క్రీన్-3	బేబీజాన్(హిందీ)-10.00, ముఫాసా(తెలుగు)- 1.30, 4.20, 7.10, 10.00
స్క్రీన్-4	పుష్ప-2 (తెలుగు) -10.05, 2.10, 6.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మాక్స్ (తెలుగు)-10.40, 1.30, శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ (తెలుగు) - 4.30, పుష్ప2 -7.00, బేబీజాన్(హిందీ)-10.40
స్క్రీన్-2	బేబీజాన్(హిందీ)-1.00, పుష్ప-2(తెలుగు)-4.00, యుఐ(తెలుగు)-7.40, మాక్స్(తెలుగు)-10.20
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00, 7.30, పుష్ప2-1.20, 10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-11.10, 3.15, మాక్స్(తెలుగు)-7.20, ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-10.30, 1.20, 7.30, బరోజ్-3డీ(తెలుగు) - 4.10, పుష్ప-2 (హిందీ)- 10.20
స్క్రీన్-3	బేబీజాన్(హిందీ)-11.00, 10.40, పుష్ప-2(హిందీ)-2.30, 6.35
స్క్రీన్ -4	మాక్స్(తెలుగు)-10.30, 10.50, డ్రింకర్ సాయి(తెలుగు)-1.25, శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ (తెలుగు)-4.35, బేబీజాన్(హిందీ)-7.20
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15, 2.15, విడుదల2(తెలుగు)-6.15,9.15
దేవి	ముఫాసా(2డీ తెలుగు)-11.00, 2.15, 6.10 10.10
నటరాజ్	మాక్స్(తెలుగు)-11.00, 2.15, 6.10, 10.10
విజయ్	పుష్ప2 -10.30 2.15 6.10 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,300	వెండి(కిలో)	93,500
22 క్యారెట్స్	73,800		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

సామాజిక తనిఖీ ప్రజావేదిక



ప్రజావేదికలో వివరాలు తెలుసుకుంటున్న డీఆర్డీవో

డిచ్‌పల్లి: మండలంలో గతేడాది ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై శనివారం మండల పరిషత్ కార్యాలం ఆవరణలో 15వ విడత సామాజిక తనిఖీ మండల స్థాయి ప్రజావేదికను నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావేదికలో డీఆర్డీవో సాయాగౌడ్, జిల్లా విజిలెన్స్ అధికారి నారాయణ హాజరయ్యారు. వారం రోజులుగా మండలంలోని 34 జీపీల పరిధిలో ఉపాధి పనులపై చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను డీఆర్పీలు సభలో చదివి విన్పించారు. మండలంలో మొత్తం ఏడాదిలో 339 పనులకు రూ.4కోట్ల25లక్షల89వేల477లు పని జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఉపాధి కూలీలకు రూ.4కోట్ల9లక్షల96వేల216లు చెల్లింపులు జరుగగా, రూ.15లక్షల96 వేలు మెటీరీయల్ పేమెంట్ జరిగిందని వివరించారు.

ఉపాధి కూలీలు తమ బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఎంపీసీఐ లో నమోదు చేయించుకోలేక పోవడంతో కొందరి డబ్బులు రాలేకపోయాయని తెలిపారు. చెరువులో పూడిక తీత పనుల కొలతల్లో తేడాలు, ఎంబీ రికార్డు నమోదులో తేడాల వల్ల పలువురు కూలీలకు డబ్బులు తక్కువ వచ్చాయని డీఆర్పీలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీలు సురేందర్‌బాబు, భగవత్, ఈజీఎస్ ఏపీవో మంజుల, డీపీఎం అశోక్, ఈసీ సుధాకర్‌గౌడ్, టీఏలు ఉమేశ్, పరమేశ్, సాయికుమార్, అరుంధతి, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

4న ఉమ్మడి జిల్లా స్థాయి సైన్స్ క్విజ్

ఖలీల్‌వాడి: మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ డివిజన్ జిల్లా పాఠశాల స్థాయి విద్యార్థులకు క్విజ్ పోటీలు జనవరి4న నిర్వహించనున్నట్లు డీసీ సోమిరెడ్డి శనివారం పేర్కొన్నారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఈ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. పోటీల్లో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొనవచ్చనని చెప్పారు. ఒక్కొక్క పాఠశాల, కళాశాల నుంచి 5 జట్లకు అవకాశం ఉంటుందన్నారు. 'నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగం, మాదకద్రవ్యాల వల్ల నష్టం' అనే అంశంపై క్విజ్ పోటీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ క్విజ్ తెలుగు, ఆంగ్లం భాషలో ఉంటుందని, క్విజ్ రెండు దశలలో ఉంటుందని పేర్కొన్నారు. పోటీల్లో గెలిచే విజేతలకు డిజిటల్ ట్యాబ్‌లు, డిజిటల్ గడియారాలు, పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాలు, జ్ఞాపికలను బహుమతులుగా అందిస్తామన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు నిజామాబాద్-99664 40700, కామారెడ్డి-93946 80680 నంబర్లను సంప్రదించాలన్నారు. జనవరి 2వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, దీనికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని అన్నారు.